క్లుప్తంగా

తిరుమలగిరి ఎంపీడీఓగా మల్లీశ్వర్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల నూతన ఎంపీడీఓ గా మల్లీశ్వర్ నియమితుల య్యారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న ఖాజాఅస్గర్‌అలీ బదిలీల్లో భాగంగా సూర్యాపేట జిల్లా, మేళ్లచెరువు ఎంపీడీఓగా వెళ్లగా సంగారెడ్డిలో పనిచేస్తున్న మల్లీశ్వర్ తిరుమలగిరికి బదిలీపై వచ్చారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

చింతపల్లి : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 11న 9స్టేట్ సుటాకాన్ కరాటే పోటీల్లో మండల పరిధిలోని వింజమూరు జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పాఠశాలకు చెందిన తేజస్వాని గోల్డ్ మెడల్, అర్పిత సిల్వర్ మెడల్, నిరీక్షణ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బుచ్చయ్య, ఉపాధ్యాయులు మిర్యాల శ్రీనివాస్, వెంకటేష్, లక్ష్మణ్‌కుమార్, వేదావతి, కరాటే మాస్టర్ సురేష్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

హాలియా : చట్టాలపై అవగాహన కలిగి ఉంటే, మహిళలు, యువతుల్లో ప్రశ్నించేతత్వం అలవడుతుందని అనుముల సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం అనుముల మండలంలోని మారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాలలో నిర్వహించిన 'బేటీ పడావో బేటీ బచావో' కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బాలికలకు క్విజ్, వ్యాసరచన పోటీ నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సరిత, హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనయ్య, ప్రైమరీ హెచ్‌ఎం జితేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

మిర్యాలగూడ అర్బన్ : పోగొట్టుకున్న, దొంగలించబడిన సెల్‌ఫోన్లను గుర్తించిన టూ టౌన్ పోలీసులు నిజమైన యజమానులకు అప్పగించారు. సీఐ నాగార్జున మాట్లాడుతూ పోగొట్టుకున్న, దొంగిలించబడిన సెల్‌ఫోన్లను సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటీ రిజిస్టర్ పోర్టల్‌ను ఉపయోగించి వాటి జాడను తెలుసుకుని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గురువారం ఫోన్లను నిజమైన యజమానులకు అపగించినట్లు తెలిపారు. మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసిన సిబ్బందిని అభినందించారు.

మాడుగులపల్లి తహసీల్దార్‌గా పద్మ

మాడుగులపల్లి : మండల తహసీల్దార్‌గా పానుకొల్లు పద్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన జమీరొద్దీన్ నకిరేకల్‌కు బదిలీ అయ్యారు. తిప్పర్తి తహసీల్దార్‌గా పని చేసిన పద్మ బదిలీపై ఇక్కడి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అన్నివిధాలా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. అన్నివర్గాల, పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, కార్యాలయం సిబ్బంది సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎంపీడీఓగా తిరుమల స్వామి

మాడుగులపల్లి ఎంపీడీఓగా తిరుమల స్వామి శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక్కడ నాలుగేళ్లకుపైగా ఎంపీడీఓగా సేవలందించిన దండా జితేందర్‌రెడ్డి ఇటీవల జరిగిన బదిలీల్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు వెళ్లారు. వికారాబాద్ జిల్లాలోని దౌలతాబాద్ ఎంపీడీఓగా పనిచేస్తున్న తిరుమల స్వామి ఇక్కడికి రానున్నారు.

ఎంపీఓ రవికుమార్ బదిలీ

మండల పంచాయతీ అధికారి రవికుమార్ త్వరలో బదిలీ కానున్నారు. నాలుగున్నరేళ్ల పాటు ఆయన ఎంపీఓగా ఇక్కడ సేవలందిస్తున్నారు. బదిలీపై ఆయన మర్రిగూడెం మండలానికి వెళ్లనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఇన్‌చార్జ్ ఎంపీడీఓగానూ రవికుమార్ కొనసాగుతున్నారు. నూతన ఎంపీడీఓ రాగానే ఆయన విధుల నుంచి రిలీవ్ కానున్నట్లు సమాచారం.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత



స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న సీఐ వీరబాబు ఆర్‌అండ్‌బీ ఈఈ ఖాజన్‌గౌడ్

మిర్యాలగూడ : నార్కట్‌పల్లి- అద్దంకి రహదారి వెంట ఉన్న 21 ప్రభుత్వ పాఠశాలలో గతేడాది ఉత్తమ ప్రతిభ కనబరిచిన 31మంది పదో తరగతి విద్యార్థులకు క్యూబ్ రూట్స్ ఫౌండేషన్, నార్కట్‌పల్లి- అద్దంకి మేదరమెట్ల ఎక్స్‌ప్రెస్ హైవే లిమిటెడ్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఆ చెక్కులను సీఐ వీరబాబు, ఆర్‌అండ్‌బీ ఈఈ ఖాజన్‌గౌడ్‌లు విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఏర్పర్చుకొని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఏఈ రాంబాబు, క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ అధికారులు అరుణ్ చక్రవర్తి, మైత్రి, నర్సింగ్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, మదార్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్



మిర్యాలగూడ : మహాభోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, గిరిజనులు



మిర్యాలగూడ అర్బన్ : కేఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంత్‌సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

మిర్యాలగూడ : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ అని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం సంత్‌సేవాలాల్ 285వ జయంతి సందర్భంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మహా భోగ్‌బండార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలో రూ.1.20కోట్లతో సంత్ సేవాలాల్ భవనాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంఈఓ బాలాజీనాయక్, నాయకులు ఆంగోతు లలితహాతీరాం, చిట్టిబాబునాయక్, వీరనాయక్, కుర్ర కాంతి, కుర్ర కృష్ణకాంత్, బానావత్ సైదులు, తిరుపతినాయక్, ధర్మానాయక్, వెంకన్ననాయక్, హేమానాయక్, హరినాయక్, విద్యాచందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని కెఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ.. ధైర్య సాహాలకు ప్రతీకగా నిలిచిన సేవాలాల్ మహారాజ్ బంజారా గిరిజనులకు సాంఘీక వివక్షతకు గురికాకుండా సాంఘీక, ఆర్థిక శక్తిలో వెన్నుదన్నుగా ఉండి గోరుబంజారా సంఘసంస్కర్త అయ్యాడని, అతడి ధైర్య సాహసాలకు మొచ్చిన నిజాం ఈ నాటి బంజారాహిల్స్,



తిరుమలగిరి జెడ్పీహెచ్‌ఎస్‌లో..

మహారజ్ గంజ్ లాంటి ప్రాంతాలను ఇచ్చాడని గుర్తు చేశారు. తెలుగు, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అద్యాపకులు రామిరెడ్డి, హేము, ఎన్‌ఎస్‌ఎస ఫోగ్రాం ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, జె,నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని డొంక తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఇస్లావత్ తండాలో శ్రీ గణపతి అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో బంజారా మహిళ ఎన్‌జీఓ ఫౌండర్ డాక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో సంత్‌సేవాలాల్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ బంజారుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్ సుజాత, గ్రామస్తులు అధితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీసంత్‌సేలాల్ మహారాజ్ జయంతి వేడుక



కొండమల్లేపల్లిలో..

లను గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పార్వతమ్మ, వినయ్ కుమార్, బాను, భాస్కర్‌రెడ్డి, అవుల మధు, శశిధర్‌రెడ్డి, మోతీలాల్, సునిత, రాహెల్‌కుమారీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ 285వ జయంతిని గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద సేవాలాల్‌మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దస్రూనాయక్, లాలునాయక్, పాండునాయక్, రవినాయక్, తులసిరాం, శక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం



కల్యాణానికి హాజరైన భక్తులు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని మేడారంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం తెల్లవారుజామున 4 గంటలకు స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో సుమారు 750జంటలు పీటలపై కూర్చొని కల్యాణాన్ని నిర్వహించారు. పూజారుల మంత్రోచ్చరణల మధ్య కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. కళ్యాణం అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాండ్లు, కట్న కానుకలను సమర్పించుకున్నారు. ఈ కల్యాణోత్సవానికి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ యల్గూరి చెన్నారెడ్డి,వైస్ చైర్మన్ మిర్యాల సత్యం,ఆలయదర్మకర్త తెరటిపల్లి విఠల్ ,ఎంపీటీసీ నక్క రాములు,ప్రభాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా చేయాలని రైతుల ధర్నా

త్రిపురారం : వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండలానికి చెందిన రైతులు స్థానిక సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో 16 గంటల పాటు విద్యుత్ సరఫరా అయ్యేదని ప్రస్తుతం 12గంటలు కూడా రావడం లేదని విపరీతంగా కోతలు పెడుతుండడంతో పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడికి చేరుకున్న విద్యుత్ ఏఈ, పోలీసులు చేరుకొని గతంలో మాదిరిగా కరెంట్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు సర్ది చెప్పడంతో రైతులు ధర్నాను విరమించారు.



త్రిపురారం సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

నందికొండ మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్



నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ కమిషనర్‌గా శ్రీనివాస్ గురువారం విధుల్లో చేరారు. ఆయన సూర్యపేట జిల్లా తిరుమలగిరి నుండి ఇక్కడికి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ హాలియా మున్సిపాలిటీ కమిషనర్ వీరారెడ్డి ఇన్‌చార్జ్ కమీషనర్‌గా విధులు నిర్వహించారు.

దేవరకొండ మున్సిపల్ కమిషనర్‌గా భాస్కర్‌రెడ్డి



దేవరకొండ : దేవరకొండ మున్సిపల్ కమిషనర్‌గా ఎస్.భాస్కర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన వెంకటయ్య బదిలీపై నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్‌కు వెళ్లగా వనపర్తి మున్సిపల్ కమీషనర్‌గా పనిచేస్తున్న భాస్కర్‌రెడ్డి బదిలీపై దేవరకొండ వచ్చారు. మున్సిపాల్టీ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు.

ఘనంగా శ్రీఅష్టలక్ష్మి ఆలయ వార్షికోత్సవం



మిర్యాలగూడ : అష్టలక్ష్మి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



వేములపల్లి : కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

మిర్యాలగూడ : పట్టణంలోని రైల్వేకాలనీలోని శ్రీసాయిదత్త ఆశ్రమంలోని శ్రీ అష్టలక్ష్మి ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం భక్తులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే శ్రీ అష్టలక్ష్మి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష్మీనారాయణ స్వామివారికి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణం, పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, నరేందర్, మట్టయ్య, సోమన్న, జగన్నాధరావు, జానకిరాముడు, విక్రమ్, వెంకన్న, అంజిబాబు, చంద్రకాంత్ పాల్గొన్నారు.

వెండి అభరణాలు బహూకరణ

అవంతీపురంలోని శ్రీ సరస్వతి అమ్మవారి దేవాలయంలో కుక్కడపు రామ్మూర్తి, అతని కుమారులు కుక్కడపు సంతోష్‌రాధిక, సముద్రాల మహేష్‌లతలు సుమారు రూ.3లక్షల విలువైన వెండి ఆభరణాలను బహూకరించినట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ శరత్‌బాబు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవ విగ్రహానికి సుమారు మూడున్నర కిలోల వెండి తొడుగును దాతలు అందించినట్లు తెలిపారు.

వైభవంగా లక్ష్మీతిరుపతమ్మ కల్యాణం

వేములపల్లి : మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో కొలువైన గోపయ్య సమేత శ్రీలక్ష్మీతిరుపతమ్మ అమ్మవారి ఆలయ 5వ వార్షికోత్సవం సందర్భంగా కల్యాణాన్ని వేద పండితులు సూర్యకుమార్‌శర్మ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంతోపాటు సమీప ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కల్యాణోత్సవాన్ని వీక్షించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

పెద్దఅడిశర్లపల్లి : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ మతతత్వ విధానానికి వ్యతిరేకంగా చేపట్టిన గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెరికె విజయ్‌కుమార్ కోరారు. గురువారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో నల్ల చట్టాలు తెచ్చి రైతులను కూలీలుగా మార్చేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రఘుమారెడ్డి,శ్రీను, రమణ, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజయ్‌కుమార్

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

చింతపల్లి : హైదరాబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నాంపల్లి సీఐ జలేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం నాంపల్లి సీఐగా బాధ్యతలు చేపట్టిన అనంతరం చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారి చింతపల్లి మండలంలోని మాల్ వెంకటేశ్వరనగర్ నుంచి వెంకటంపేట వరకు సుమారు 33కిలోమీటర్ల వ్యవధిలో ప్రతిరోజు పోలీస్ పెట్రోలింగ్ వాహనంతో మాల్‌వెంకటేశ్వరనగర్, చింతపల్లి కూడలిలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీ చేపట్టనున్నట్లు తెలిపారు. మాల్ ప్రధాన రహదారి రోడ్డుకు ఇరువైపులా వాహనాలను నిలుపరాదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు ఉంటాయని అన్నారు సమావేశంలో ఎస్.ఐ బి.యాదయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



కొండమల్లేపల్లి : డ్రైవర్లకు సూచనలు చేస్తున్న సీఐ

కొండమల్లేపల్లి : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ వాహనదారులు, డ్రైవర్లకు సూచించారు. గురువారం కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆటో, క్రూజర్ డ్రైవర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. కొండమల్లేపల్లిలో రోజుకురోజుకు పెరిగిపోతున్న వాహన రద్దీ దృష్ట్యా వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలను ఇష్టానుసారంగా వాహనాలను నిలిపినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా, డ్రైవిగ్ లైసెన్స్ లేకున్నా, వాహన పత్రాలు లేకుంటే చట్టరీత్య చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. సీఐ వెంట ఎస్‌ఐ రామ్మూర్తి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం



వేములపల్లి : వ్యవసాయ పనిముట్లకు పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

వేములపల్లి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ అధ్యక్షుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శెట్టిపాలెం శివాలయం వద్ద వ్యవసాయ పనిముట్లకు, ఆవుకు పూజలు నిర్వహించి ఆయన మాట్లాడారు. రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చలమల్ల సీతారాంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయన్న, నాయకులు పెదమాం వెంకన్న, జవ్వాజి సత్యనారాయణ, భరత్, మహేష్, సత్యకుమార్, లవయ్య, ప్రభాకర్, సతీష్, సైదులు, శ్రీను, బాబురావు, వెంకటరమణ, సైదిరెడ్డి పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికలే లక్ష్యంగా సంకల్ప యాత్ర

మిర్యాలగూడ టౌన్ : వచ్చే పార్లమెంటు ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుంచి జోగులాంబ నుంచి విజయ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్లు బీజేపీ జాతీయ నాయకులు గోలి మధుసూధన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో నిర్వహించిన బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ యాత్ర మిర్యాలగూడకు కూడా వస్తుందని, ప్రతీ కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, లచ్చిరెడ్డి, రమేష్, పురుషోత్తంరెడ్డి, రతన్‌సింగ్ నాయక్, సత్యప్రసాద్, సీతారాంరెడ్డి, సరితశేఖర్, వెంకట్‌రెడ్డి, శ్యాం, గిరి, విద్యాసాగర్, కొండల్, సాంబమూర్తి, జానకిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మభిక్షం ఆశయ సాధనకు కృషిచేయాలి



దేవరకొండ : ధర్మభిక్షం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


దేవరకొండ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ ధర్మభిక్షం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో ధర్మభిక్షం 102వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పల్లె నర్సింహ, కుంభం జయరాములు, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, జూలూరి వెంకట్రాములు, ఎండీ మైనొద్దీన్, బొడ్డు లక్ష్మయ్య, కాటం గోవర్ధన్, పగిళ్ల బుచ్చయ్య పాల్గొన్నారు.

డిండి : మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం జయంతి వేడుకలు గురువారం మండల కేంద్రంలో ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, సాయి, చంద్రయ్య, బాలయ్య, రాంబాబు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం కార్యవర్గం ఎన్నిక

తిపురారం : మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ బిక్షం రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్రిపురారం మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా షేక్ జాఫర్, ప్రధాన కార్యదర్శిగా జిల్లా ఉపేందర్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా కంచి రమేష్, గౌరవ సలహాదారుగా కొడిరెక్క రాజేంద్ర కుమార్, ఉపాధ్యక్షుడిగా మేరెడ్డి శ్యామ్, మందడి సతీష్ రెడ్డి, జాయింట్ సెక్కటరీగా రాధా, ట్రెజరర్‌గా బంటు వాణి లనుయ ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు ఓంటెద్దు హరిత, పులి మదన్ మోహన్, పెట్టెం బిక్షపతి, ఆదాసు శ్రీను, అద్దికి పుశరాములు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ



చోరీ జరిగిన ఇంట్లో వివరాలు సేకరిస్తున్న పోలీసులు

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మండలం అవంతిపురంలో గురువారం తాళం వేసిన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ సతీష్‌వర్మ తెలిపిన వివరాల ప్రకారం.. అవంతీపురం గ్రామంలోని కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారి వెంట నివాసముంటున్న శివనేని లక్ష్మి, వెంకటేశ్వర్లు దంపతులు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు సంతానం. రోజు మాదిరిగానే లక్ష్మి, వెంకటేశ్వర్లు దంపతులు గురువారం మిర్యాలగూడకు కూలీ పనులకు వెళ్లగా చిన్న కుమార్తె స్కూల్‌కు వెళ్లింది. పెద్ద కుమార్తె మిర్యాలగూడలో కాలేజీకి వెళ్లింది. మధ్యాహ్నం పెద్ద కుమార్తె కాలేజీ నుంచి ఇంటికి వచ్చేసరికి ఇంటికి వేసిన తాళం పగులగొట్టి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని దుస్తులు చిందరవందరగా పడి ఉన్నాయి. అంతేకాకుండా బీరువాలోని రూ.48వేలు చోరీకి గుర్తించి విషయం తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో లక్ష్మి, వెంకటేశ్వర్లు దంపతులు మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ సతీష్‌వర్మ తన సిబ్బందితో పాటు నల్లగొండ నుంచి క్లూస్ టీంను పిలిపించి సంఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్రలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



లింగునాయక్ (ఫైల్)

మిర్యాలగూడ టౌన్: విద్యుదాఘాతంతో రైతు మృతి చెందాడు. ఈ ఘటన మిర్యాలగూడ మండలంలోని జాలుబావితండాలో గురువారం జరిగింది. గ్రామస్తులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జాలుబావితండాకు చెందిన జెర్పుల లింగునాయక్(32) తనకున్న ఎకరంన్నర పొలంతో పాటు మరికొంత పొలాన్ని కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటున్నాడు. తాను సాగుచేస్తున్న పొలం వద్ద బోరు మోటారు పనిచేయకపోవడంతో గురువారం సాయంత్రం ఓ మెకానిక్‌ను తీసుకొచ్చాడు. ఆ మెకానిక్ మోటారు బాగానే ఉందని చెప్పి వెళ్లిపోయాడు. దీంతో లింగునాయక్, అతడి భార్య మంగ ఇరువురు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్తుతుండగా ఎర్త్ వైరు తగలడంతో విద్యుదాఘాతానికి గురై లింగునాయక్ శరీరం కొంత మేర కాలిపోయింది. దీంతో వెనుక నుంచి వస్తున్న భార్య మంగను దగ్గరికి రావద్దంటూ గట్టిగా అరువగా పక్కనే ఉన్న రైతులు కూడా అక్కడికి వచ్చారు. లింగునాయక్‌ను వెంటనే మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుడికి ఇద్దరు కవల పిల్లలు సంతానం. మృతుడి తండ్రి బాషాసింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



పాండురంగారెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పల్లిగుండ్ల తండాలోని శ్రీ దత్తాత్రేయ స్వామి, వెంకటేశ్వర, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మహా గొప్పదని, తమ ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్న సేవా కార్యక్రమాల్లో అన్నదానానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమటి సభ్యులు, గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, నాయకులు జనార్థన్‌రెడ్డి, పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ముస్తఫ్ఫా, రూప్లా, కృష్ణా, స్వామి పాల్గొన్నారు.

హోటల్ నిర్వాహకుడిపై యువకుల దాడి



గాయపడిన హోటల్ నిర్వాహకుడు సురేష్

మిర్యాలగూడ అర్బన్: న్యూడిల్స్ తిని డబ్బులు ఇవ్వకుండా వెళ్తున్న యువకులను డబ్బులు అడిగిన హోటల్ నిర్వాహకుడిపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ ఘటన బుధవారం అర్ధరాత్రి మిర్యాలగూడ పట్టణంలోని నార్కట్‌పల్లి-అద్దంకి బైపాస్‌లో ఏడుకోట్లతండా వద్ద జరిగింది. మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏడుకోట్లతండా వద్ద రోడ్డు వెంట ఉన్న హోటల్‌లోకి బుధవారం అర్ధరాత్రి ఐదుగురు యువకులు వెళ్లి న్యూడిల్స్ తిన్నారు. తిన్న తర్వాత వారు బిల్లు ఇవ్వకుండా వెళ్లిపోతుండగా.. హోటల్ నిర్వాహకుడు బొమ్మగాని సురేష్ డబ్బులు అడిగాడు. మత్తులో ఉన్న ఆ ఐదుగురు యువకులు ఃమమ్ములనే డబ్బులు అడుగుతావా..ా అంటూ సురేష్‌ను విచక్షణారహితంగా కొట్టారు. దీంతో సురేష్ ముక్కుకు తీవ్రగాయం అయ్యింది. గాయపడిన సురేష్‌ను హోటల్ పనిచేసే వ్యక్తులు మిర్యాలగూడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐదుగురు యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.